క్లుప్తంగా

ఎస్టీ జాబితాలో చేర్చండి



అలంపూర్: జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామిని రాష్ట్ర గిరిజన అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని దక్షిణ కాశీ అతిథి గృహంలో నియోజకవర్గంలోని వాల్మీకి నాయకులు మంత్రిని కలిశారు. వాల్మీకులను ఎస్టీ జాబితాను పునరుద్ధరించాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు.మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు మాజీ జెడ్పీటీసీ మద్దిలేటి, నారాయణ, శ్రీనివాసులు, జగన్ మోహన్ నాయుడు తదితరులు ఉన్నారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని ఎర్రవల్లి చౌరస్తాలో రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు సోమవారం అలంపూర్ ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని అలంపూర్ జోగుళాంబ ఆలయ దర్శనానికి వెళ్తున్న మంత్రికి ఎమ్మెల్యే అబ్రహం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

జడ్జిని కలిసిన ఏజీపీ



అలంపూర్: పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కమలాపురం కవితను ఏజీపీ నరసింహా సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జడ్జికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ముగిసిన ప్రేరణ తరగతులు



అయిజ: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో సోమవారం 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. మోటివేషన్ స్పీకర్ రవీంద్రధీర, ఈశ్వర్‌లు విద్యార్థులకు గోల్ సెట్టింగ్, మెమోరీ, స్టడీ స్కిల్స్, క్రమశిక్షణ, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శేషఫణిశర్మ, బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మల్లేష్, జెడ్పీహెచ్‌ఎస్ పులికల్, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, కేజీబీవీ విద్యార్థులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు

ఎర్రవల్లిచౌరస్తా: బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని శివాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు బీచుపల్లికి చేరుకొని భక్తిశ్రద్ధలతో శివలింగాన్ని దర్శించుకున్నారు. ఓం నమః శివాయ నామస్మరణ మార్మోగింది.

మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి



ఎర్రవల్లిచౌరస్తా: మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎంపీడీఓ రాఘవ అన్నారు. సోమవారం ఇటిక్యాల గ్రామ పంచాయతీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నర్సరీని పరిశీలించి ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడారు. నర్సరీలో ఏర్పాటు చేసిన బ్యాగులలో వెంటనే సీడ్‌ను నాటాలని సూచించారు. సకాలంలో మొక్కలు ఎదగడంతో పాటుగా మొక్కలు ఆరోగ్యంగా ఉండేలా పెంచాలన్నారు. నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంల ఏపీఓ అనిల్, తదితరులు ఉన్నారు.

నేడు హెచ్‌ఎంల సమావేశం

మల్దకల్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంఈఓ కొండారెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని పాఠశాలలకు చెందిన హెచ్‌ఎంలు, హాజరు కావాలని ఆయన కోరారు.



రాజోళిలో స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు



కేటీదొడ్డి ఆలయంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత ..

గోవిందా.. గోవింద

జిల్లా వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని సోమవారం తెల్లవారుజాము నుంచి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. కృష్ణానది, తుంగభద్ర నదులలో పవిత్ర స్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా వేంకటేశ్వరస్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకొని తరించారు. గోవిందా నామస్మరణ మార్మోగింది. భక్తుల రద్దీ దృష్ట్యా అన్ని ఏర్పాట్లు చేశారు. ఎటువంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ఆలయాల వద్ద పోలీసులు చర్యలు తీసుకున్నారు. అత్యవసర సేవల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



మల్దకల్ ఆదిశిలా క్షేత్రంలో..



కేటీదొడ్డి ఆలయంలో డీకే అరుణ



ఉండవెల్లిలో వేంకటేశ్వర స్వామి విగ్రహాలు



మల్దకల్‌లో పూజలు చేస్తున్న వేదపండితులు



మానవపాడులో అన్నదానం



అయిజ మండలం ఉత్తనూరులో



ఉండవెల్లిలో కల్యాణంలో పాల్గొన్న భక్తులు

బాలిక ఆచూకీ లభ్యం

అలంపూర్: పట్టణంలో బాలిక(17) ఆదివారం అదృశ్యమైన సంఘటన పాఠకులకు విధితమే. బాలిక ఇంట్లో నుంచి వెళ్లిపోయి సోమవారం వడ్డేపల్లి గురుకుల పాఠశాల దగ్గర ఉండగా అక్కడి ఉపాధ్యాయులు గమనించి డీసీపీఓకు సమాచారం ఇచ్చారు. డీసీపీఓ నరసింహా, చైల్డ్‌లైన్ కో–ఆర్డినేటర్ శివలీల అక్కడికి చేరుకొని బాలికతో మాట్లాడి వడ్డేపల్లి ఎస్‌ఐ శ్రీనివాస్‌కు సమాచారం అందించారు. అక్కడి నుంచి కేర్ అండ్ ప్రొటెక్షన్ కోసం గద్వాలలోని సఖి సెంటర్‌కు తరలించారు. బాల్య వివాహం చేస్తారని భయంతో బాలిక ఇంటి నుంచి బయటకు వచ్చినట్లు ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు.

బైక్‌ను ఢీ కొన్న కారు

ఉండవెల్లి: మండలంలోని జాతీయ రహదారిపై హైదరాబాద్ నుంచి కర్నూల్‌కు వెళ్తున్న కారు ముందున్న బైక్‌ను ఢీ కొన్న ఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన కిషోర్ వివిధ పనుల నిమిత్తం కారులో కర్నూల్ వైపు వెళ్తుండగా మండల కేంద్రంలోని శివారులో వీకేర్‌కు దగ్గరకు రాగానే ముందును బైక్‌ను ఢీ కొట్టాడు. బైక్‌పై ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కర్నూల్ ఆస్పత్రికి తరలించారు.

పార్టీని బలోపేతం చేద్దాం

గట్టు: బూత్ స్థాయి నుంచి బీజేపీ బలోపేతానికి కృషి చేద్దామని ఆ పార్టీ గద్వాల అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు కోరారు. సోమవారం లింగాపురం శక్తి కేంద్రంలో బూత్ కమిటీల ఇన్‌చార్జ్ నర్సింహులుగౌడ్, బీజేపీ మండల కార్యదర్శి నాగరాజుల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రామాంజనేయులు మాట్లాడుతూ బీజేపీని గ్రామస్థాయి నుంచి పటిష్టం చేయడానికి కార్యకర్తలు సిద్ధం కావాలని సూచించారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లలో తరహాలో పార్టీని గ్రామ స్థాయి నుంచి పటిష్టం చేద్దామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బల్గెర శివారెడ్డి, వీరేష్‌గౌడ్, సోమేష్‌గౌడ్, గోవిందు, శ్రీనివాసరెడ్డి విక్రమ్ సింహారెడ్డి, నర్సింహులుగౌడ్, భీమన్న, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

మెటీరియల్‌తో హాజరు కావాలి

గట్టు: మండల పరిధిలోని చాగదోన ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి బోధన అభ్యసన సామగ్రి మేళాను నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ కొండారెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కాంప్లెక్స్‌లో ఎంపికైన 8,10 తరగతులకు సంబంధించిన బోధన అభ్యసన సామగ్రిని తీసుకొని ఉపాధ్యాయులు మధ్యాహ్నం హాజరు కావాలని కోరారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



శాంతినగర్‌లో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ నరసింహా



ఇటిక్యాలలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ రాజు

శాంతినగర్: వడ్డేపల్లి మండల పీఆర్‌టీయూ టీఎస్ శాఖ ఆధ్వర్యంలో శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. మండల విద్యాశాఖాధికారి నరసింహా, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాసులు, పీఆర్‌టీయూ టీఎస్ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శేషన్నలు 2023 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ సభ్యులు విజయసారథిరెడ్డి, హరున్‌రషీద్, శ్యామ్యూల్, భాస్కర్, మహిళా ఉపాధ్యక్షురాలు వెంకటనర్సమ్మ, అజయకుమారి, శేషమ్మ, కల్యాణిజ్యోతి, మనోహర్‌బాబు, చెన్నారెడ్డి, సిద్దయ్య, ఊషన్న, పాల్గొన్నారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని ఎర్రవల్లి సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాలలో సోమవారం కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈఓ రాజు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, సంధ్యారెడ్డి, నందిని, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

నూతన కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రంజిత్ కుమార్

ధరూరు: మండల కేంద్రంలో సోమవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయాన్ని ఆ సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నడిగడ్డ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద వర్గాల ప్రజలు ఎక్కువగా ఉన్నారని, వారి సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం పోరాటం చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు గోవిందు, కార్యదర్శి లవన్న, సుదర్శన్, రంగస్వామి, ఉపాధ్యక్షుడు మునెప్ప, నాయకులు రాము, రామకృష్ణ, తిప్పన్న, పురుశరాం, జమ్మన్న, జగదీష్, సంజీవులు, విష్ణు, అవనిశ్రీ, చిన్నరాముడు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నియంతృత్వ పాలన

రాజోళి: రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతోందని కాంగ్రెస్ నాయకులు దస్తగిరి, గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. సోమవారం సర్పంచుల సమస్యలపై హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు వెళ్తున్న పార్టీ మండల నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో అశోక్ రెడ్డి, గోపి, హనీఫ్, హసన్ ఉన్నారు.

మానవపాడు: సర్పంచ్‌ల సమస్యలకు మద్దతుగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హైదారాబాద్‌లో ఇందిరాపార్క్ వద్ద సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో మండలంలోని పలువురు నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంతపూచీకత్తుపై విడుదల చేశారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు సర్పంచులను సోమవారం ఇటిక్యాల పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా జీపీలకు కేంద్రం విడుదల చేసిన నిధులను రాష్ట్రం మళ్లించడంపై హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో చేపట్టిన ఆందోళనకు వెళ్తున్న సర్పంచులను ఎర్రవల్లిలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో ఎర్రవల్లి సర్పంచ్ జోగుల రవి తదితరులు ఉన్నారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులను సోమవారం పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ బాల్‌రాజు తెలిపారు. హైదరాబాద్ తరలుతున్న 11 మంది కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీపై విడుదల చేశారు. కార్యక్రమంలో సర్పంచులు శేషన్ గౌడ్, నాగేష్, నరెందర్ నాయుడు, నాయకులు గోపాల్, నాగరాజు, నరెందర్, రమేష్, తదితరులు ఉన్నారు.

పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త కృషి

మల్దకల్: బిజేపి పార్టీ పటిష్టతకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని నీలిపల్లి, చర్లగార్లపాడు, ఎద్దులగూడెం, మల్దకల్ గ్రామాలలో బూత్‌కమిటీలను నియమించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. టీఆర్‌ఎస్ చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను బీజేపీ కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు వివరించాలన్నారు. ప్రధాని నరేంద్రమోడీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్‌రెడ్డి, నాగరాజు, వెంకటేష్, రాజశేఖర్, గోపాల్‌రెడ్డి, లవన్న, దర్పెల్లి, గోవిందు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



బూత్‌కమిటీ సభ్యులతో రామచంద్రారెడ్డి

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ధరూరు: మండలంలోని మన్నాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. పాఠశాల హెచ్‌ఎం యోగేందర్ ఆధ్వర్యంలో అన్ని తరగతులలో ఆయా క్లాస్ టీచర్లు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మందా జగన్నాథం ప్రత్యేక పూజలు



వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న మాజీ ఎంపీ మందా జగన్నాథం

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలం పెద్దదిన్నె లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సోమవారం మాజీ ఎంపీ, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మందా జగన్నాథం సందర్శించారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఆలయంలో కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆయన పాల్గొని శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆయనను పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి శేష వస్త్రాలతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలను అందించి ఆలయ చరిత్రను గురించి వివరించారు. అనంతరం పాము కాటుకు గురైన చాగాపురం ఏఈఓ భరత్ సింహాను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు మందా శ్రీనాథ్, సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, బలరాముడు, రాంరెడ్డి, రాందేవ్‌రెడ్డి, ఆలయ అర్చకులు, పాల్గొన్నారు.

పటిష్టంగా ఫ్రెండ్లీ పోలీసింగ్



ఎస్పీ రంజన్‌రతన్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డీఎస్పీ తదితరులు

గద్వాల క్రైం: ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ప్రతి ఒక్క పోలీస్ ఫిర్యాదు దారుల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్పీ రంజన్ రతన్‌కుమార్ సూచించారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గత సంవత్సరంలోని పెండింగ్ కేసులపై నిర్లక్ష్యం చేయకుండా నిందితులకు శిక్షలు పడే విధంగా చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిఘా, గస్తీ ముమ్మరం చేయాలని, భూ సంబంధ కేసులపై జోక్యం వద్దన్నారు. అనంతరం ఎస్పీకి పలువురు సిబ్బంది నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ రంగస్వామి, ఏఓ సతిష్‌కుమార్, సీఐలు చంద్రశేఖర్, శివశంకర్‌గౌడు, సూర్యనాయక్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

గ్రీవెన్స్‌కు 16 అర్జీలు

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు 16 ఫిర్యాదులు అందాయి. వివిధ మండలాలకు చెందిన అర్జీదారులు భూ వివాద, కుటుంబ, ఆస్తి తగదాలపై ఎస్పీ రంజన్‌రతన్ కుమార్ దృష్టికి సమస్యలు తీసుకువచ్చారు. అనంతరం ఎస్పీ వారితో మాట్లాడారు. సివిల్ కేసులను కోర్టులో పరిష్కారం చేసుకోవాలని, మిగతా వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు.

వైద్య విద్యార్థికి ఘన సన్మానం

మదనాపురం: మండలంలోని అజ్జకొల్లుకు చెందిన కాల్వగడ్డ హరిక ఎంబీబీఎస్ సీటు సాధించడంతో సోమవారం గ్రామస్తులు యువజన సంఘాలు, రాజకీయ నాయకులు వేర్వేరుగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ వాకిటి బ్రహ్మమ్మ, ఉప సర్పంచ్ రామకృష్ణారెడ్డి, అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ జీఎస్ గోపి, బీసీ పొలిటికల్ జేఏసీ సంఘం మండల అధ్యక్షుడు మహేందర్‌నాయుడు హరికకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రాజు, మండ్ల రాజు, వెంకట్రాములు, రాంరెడ్డి, కుర్వ బుచ్చన్న, మన్నెం, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మక్కా యాత్రికుడు ఉస్మాన్‌కు..

మండల కేంద్రానికి చెందిన ఉస్మాన్ ముస్లింల పవిత్ర స్థలమైన మక్కాకు వెళ్తున్న తరుణంలో సోమవారం సాయంత్రం మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు ఆయనను శాలువా, పూలమాలతో సత్కరించారు. అల్లా ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీసీ నాగన్నయాదవ్, రవిందర్‌రెడ్డి, వడ్డె రాములు, కరుణాకర్ యాదవ్, గ్రంధాల లక్ష్మయ్య, భాస్కర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించాలి



ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

అయిజ: పట్టణంలో వ్యాపారం నిర్వహిస్తున్న వారందరూ ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య కోరారు. సోమవారం పట్టణంలో నిర్వహిస్తున్న వ్యాపార దుకాణ యజమానుల నుంచి మున్సిపల్ అధికారులు, సిబ్బంది ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడారు. 2021–22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వసూళ్లకు మాన్యువల్‌గా రికార్డు చేస్తామని, 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు తీసుకొని ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేస్తామని పేర్కొన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుల కోసం దుకాణాల యజమానులు ఆధార్ కార్డ్, పాన్‌కార్డు, షాప్ రెంటల్ అగ్రిమెంట్, ఇంటి పన్ను, షాప్ ఫొటోలు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్ నరేష్, శానిటరీ జవాన్లు సురేందర్, ప్రకాష్, ఆనంద్, రాకేష్ పాల్గొన్నారు.

స్థాయి మరిచి విమర్శలు చేయొద్దు



మాట్లాడుతున్న శేక్షావలి ఆచారి

అయిజ: బీఆర్‌ఎస్ నాయకులు స్థాయి మరిచి విమర్శలు చేయొద్దని కాంగ్రెస్ రాష్ట్ర ఓబీసీ కార్యదర్శి శేక్షావలిఆచారి అన్నారు. సోమవారం సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పత్తి రైతులకు మద్దతు ధర కల్పించాలని ముఖ్యమంత్రికి లేఖ రాస్తే అయిజ మున్సిపాలిటీకి చెందిన కొందరు బీఆర్‌ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం పత్తికి మద్దతు ధర కల్పించినా ప్రభుత్వం బోనస్ ధర కల్పించవచ్చనే విషయ పరిజ్ఞానం కూడా బీఆర్‌ఎస్ నాయకులు లేదని విమర్శించారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి బోనస్ ధర కల్పించాడని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జయన్న, కౌన్సిలర్ గిత్తల దేవరాజు, బసవరాజు, మద్దిలేటి, మైనర్‌బాబు పాల్గొన్నారు.